క్లుప్తంగా

స్కీం బోర్లకు మరమ్మతు



సాక్షి ఎఫెక్ట్..

పాన్‌గల్: 'మరమ్మతుకు నోచుకోని స్కీం బోర్లు' అనే శీర్షికన సాక్షి దినపత్రికలో సోమవారం వచ్చిన కథనానికి అధికారులు స్పందించారు. శాగాపూర్‌తండాలోని స్కీం బోర్లకు అధికారులు మరమ్మతు చేయించి బోరు బిగించడంతో తండాలో నీటి ఇబ్బందులు తొలగిపోయాయి. సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేసిన 'సాక్షి' దినపత్రికకు తండావాసులు కృతజ్ఞతలు తెలిపారు.

పుస్తకాలు అందుబాటులో ఉంచాలి



కొత్తకోట రూరల్: జిల్లాలోని గ్రంథాలయాల నిర్వాహకులు పాఠకులకు గ్రంథాలయాల్లో పుస్తకాలను అందుబాటులో ఉంచాలని గ్రంథాలయాల జిల్లా చైర్మన్ గోవర్ధన్‌సాగర్ అన్నారు. మంగళవారం కొత్తకోటలోని గ్రంథాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రంథాలయంలో పేపర్, పుస్తకాలు చదువుతున్న పాఠకులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పాఠకులు పలు సమస్యలు ఆయన వివరించారు. కార్యక్రమంలో జిల్లా సెక్రెటరీ మనోజ్‌కుమార్, జిల్లా సిబ్బంది తేజ, శ్రీనివాసులు, గ్రంథాలయ లైబ్రేరియన్ తాజోద్దీన్ తదితరులు ఉన్నారు.

ఉత్తమ ఫీల్డ్ అసిస్టెంట్‌కు అభినందనలు



వీపనగండ్ల: మండలంలోని గోవర్ధనగిరిలో ఫీల్డ్ అసిస్టెంట్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న బాలకృష్ణాచారికి జిల్లా స్థాయిలో ఉత్తమ ఫీల్డ్ అసిస్టెంట్‌గా ప్రశంసా పత్రాన్ని అందజేశారు. గ్రామంలో ఉపాధి కూలీలను కూలి పనులకు తీసుకెళ్లడంతో పాటు వారికి బిల్లుల చెల్లింపు, వంద రోజుల పనిదినాలను పూర్తి చేయించడంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడంతో డీఆర్‌డీఓ ఉమాదేవి ఉత్తమ ఫీల్డ్ అసిస్టెంట్‌గా ఎంపిక చేశారు. ప్రశంసా పత్రాన్ని అందుకున్న బాలకృష్ణాచారిని ఉపాధి ఉద్యోగులు, సిబ్బంది అభినందించారు.

యాజమాన్య పద్ధతులు పాటించాలి

పాన్‌గల్: రైతులు అధికారుల సూచనలు పాటించి అధిక దిగుబడులను సాధించాలని ఏఓ రాజేంద్రనాథ్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతువేదికలో నిర్వహించిన రైతు నేస్తం కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, రైతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించే వీడియో కాన్ఫరెన్స్‌లో యాసంగిలో విత్తనాలు, ఎరువుల ఎంపిక, నారు మడి యాజమాన్యం పద్ధతులపై శాస్త్రవేత్తలు రైతులకు పలు సూచనలు, సలహాలు అందించారు. అధికారులు సూచించిన విత్తనాలు, ఎరువులనే వాడాలన్నారు. సమావేశంలో ఏఈఓలు, రైతులు పాల్గొన్నారు.

పేదలకు సంక్షేమ ఫలాలు



మదనాపురం: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డ్ చైర్మన్ పల్లెపాగ ప్రశాంత్ మాట్లాడుతూ కాంగ్రెస్‌తోనే ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. కార్యక్రమంలో నాయకులు వడ్డె కృష్ణ, జగదీష్, ఆవుల రాఘవేంద్ర, రామకృష్ణ, వెంకట్‌నారాయణ, మనివర్ధన్‌రెడ్డి, మహేష్, జానయ్య, శ్రీను, హనుమాన్‌రావు, రాజిరెడ్డి, వడ్డె రాములు, కురుమయ్య, రవీందర్‌రెడ్డి, కొండన్న, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

డ్రంకెన్ డ్రైవ్‌లో వ్యక్తికి జైలు శిక్ష

వనపర్తి రూరల్: స్థానిక రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడిన ఓ వ్యక్తికి మంగళవారం న్యాయమూర్తి 7 రోజులు జైలు శిక్ష విధించారని ఎస్‌ఐ జలంధర్‌రెడ్డి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని రాజనగరం గ్రామానికి చెందిన రాజశేఖర్ మద్యం తాగి వాహనం నడుపుతూ పట్టుబడ్డారు. ఇతడిని మంగళవారం వనపర్తి కోర్టులో హాజరుపర్చగా న్యాయమూర్తి 7 రోజుల జైలు శిక్ష విధించారు. దీంతో రాజశేఖర్‌కు రిమాండ్ పంపించామని ఎస్‌ఐ తెలిపారు.

పారిశుద్ధ్య కార్మికులే దేవుళ్లు



వనపర్తిలో కార్మికులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి, కలెక్టర్ ఆదర్శ్‌సురభి

వనపర్తిటౌన్: చాలీచాలని వేతనాలతో పారిశుద్ధ్య పనులు చేపడుతూ ప్రజారోగ్యం కాపాడుతున్న పారిశుద్ధ్య కార్మికులు దేవుళ్లతో సమానమని, కార్మికులను సన్మానిస్తే దేవుళ్లను సన్మానించినట్లుగా భావిస్తున్నట్లు ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా మంగళవారం మున్సిపల్ డేగా నిర్వహించారు. ఈ మేరకు స్థానిక దాచలక్ష్మయ్య ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ.. పట్టణంలోని లక్ష జనాభా దోమలు, వ్యాధుల బారిన పడకుండా ప్రాణాలను పణంగా పెట్టి వనపర్తిని శుభ్రం చేస్తున్న ఘనత కార్మికులదేనన్నారు. తాగునీటి సరఫరాలో కీలకంగా వ్యవహరిస్తున్న వాటర్‌లైన్‌మెన్ల సేవలు మరువలేనిని కొనియాడారు. కార్మికులకు ఈఎస్‌ఐ ఆస్పత్రి ద్వారా వైద్య సేవలు అందించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు సూచించారు. సభలో ప్రముఖ కూచిపూడి శిక్షకురాలు బక్షి లక్ష్మీప్రసన్న నేతృత్వంలో చిన్నారుల కూచిపూడి ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. అంతకుముందు కలెక్టర్ ఆదర్శ్‌సురభి, అడిషనల్ కలెక్టర్ సంచిత్ గంగ్వార్‌తో కలిసి కార్మికుల మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. మన్నెమ్మ, బాలయ్య, పద్మ, నర్సమ్మ, గణేష్‌యాదవ్, 20 మహిళ సంఘాలకు రూ. 2.3 కోట్ల విలువ గల బ్యాంక్ లింకేజీ చెక్కులను అందజేశారు. అనంతరం శ్రీకాంతాచారి వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మహేష్, వైస్‌చైర్మన్ పాకనాటి కృష్ణ, కమిషనర్ పూర్ణచందర్, మెప్మా కోఆర్డినేటర్ బాలరాజు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఉమామహేశ్వర్‌రెడ్డి, కౌన్సిలర్లు భువనేశ్వరి, సత్యం తదితరులు పాల్గొన్నారు.



ఆత్మకూర్ పోలీస్‌స్టేషన్‌లో..



అమరచింతలో..

ఆత్మకూర్: పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని చైర్‌పర్సన్ గాయత్రి, వైస్‌చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి, కమిషనర్ శశిధర్ అన్నారు. ప్రజాపాలన విజయోత్సవాల సందర్భంగా మంగళవారం స్థానిక పోలీస్‌స్టేషన్, బాలబ్రహ్మేశ్వర స్వామి ఆలయ ప్రాంగణాల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టారు. కార్యక్రమంలో ఎస్‌ఐ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుకుందాం

అమరచింత: పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు పరిసరాలు శుభ్రంగా ఉంచుకున్నప్పుడే అందరూ ఆరోగ్యంగా ఉంటారని మున్సిపల్ చైర్‌పర్సన్ మంగమ్మ అన్నారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా మంగళవారం పట్టణంలోని రెండో వార్డులో గల పోచమ్మ ఆలయం వెనక పరిసరాలు అపరిశుభ్రంగా ఉన్నాయని గుర్తించి అక్కడ పారిశుద్ధ్య పనులు చేపట్టారు. శుభ్రపరిచిన ప్రదేశంలో రంగురంగుల ముగ్గులను వేస్తూ పూలతో అలంకరించారు. అనంతరం డీఎంఆర్‌ఎం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పారిశుద్ధ్య కార్మికులకు, సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నురుల్‌నదీం, మేనేజర్ ఈసుఫ్, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

ఆశా కార్యకర్తల ఆందోళన



పాన్‌గల్‌లో డాక్టర్‌కు సమ్మె నోటీస్ అందిస్తున్న ఆశాలు



కొత్తకోట పీహెచ్‌సీలో..

కొత్తకోట రూరల్: రెండేళ్లుగా ఆశావర్కర్లకు పెండింగ్‌లో ఉన్న లెప్రసీ, పల్స్ పోలియో సర్వే డబ్బులను చెల్లించాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశాకార్యకర్తలు మంగళవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎదుట ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు నిక్సన్ మాట్లాడుతూ 2023 సంవత్సరంలో ఆశా కార్యకర్తలు చేసిన లెప్రసీ సర్వే డబ్బులు, 2024లో చేసిన పల్స్ పోలియో డబ్బులు రాష్ట్ర ప్రభుత్వం నేటికీ ఆశాలకు చెల్లించడం లేదని వాపోయారు. ఇంటర్ పరీక్షలు, గ్రూప్–3 పరీక్షల డ్యూటీలు చేసిన వారికి ఎలాంటి గౌరవేతనం ఇవ్వకుండా ఖాళీ చేతులతో పంపించారన్నారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని స్థానిక డాక్టర్‌కు అందజేశారు. కార్యక్రమంలో మంజుల, పుష్ప, అర్చన, సంతోష, రజిత, రేణుక, చంద్రకళ, మంజుల, చిట్టెమ్మ భాగ్య, స్వాతి, పద్మ, శ్వేత, గీత, కాంచన తదితరులు పాల్గొన్నారు.

నేటి కలెక్టరేట్ ధర్నాను జయప్రదం చేయండి

పాన్‌గల్: ఆశావర్కర్ల యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో సమస్యల పరిష్కారం కోరుతూ బుధవారం కలెక్టరేట్ ఎదుట నిర్వహించే ధర్నాకు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని మండల యూనియన్ నాయకురాలు మహేశ్వరి, లక్ష్మి, రేణుక పిలుపునిచ్చారు. మంగళవారం ధర్నాకు అనుమతి కోరుతూ యూనియన్ ఆధ్వర్యంలో పీహెచ్‌సీ డాక్టర్ నాగరాజుకు సమ్మె నోటీస్ అందజేశారు. కార్యక్రమంలో కవిత, నాగమణి, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల్లో నాణ్యమైన భోజనం

వీపనగండ్ల: మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు నాణ్యమైన భోజనాన్ని అందివ్వాలని అధికారులు ఆదేశించడంతో మంగళవారం మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులతో పాటు అంగన్‌వాడీ టీచర్లు సామూహిక భోజన కార్యక్రమం చేపట్టారు. ప్రభుత్వ నిబంధనల మేరకు చిన్నారులకు మెనూ ప్రకారం భోజనం అందించడమే కాక పౌష్టికాహారం, పసిపిల్లలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు అంగన్‌వాడీ టీచర్లు సుగుణా బాయి, సువర్ణ, చంద్రకళ, పారిజాత, లక్ష్మి, ఎల్లమ్మ, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

తుఫాన్ ప్రభావంతో రైతుల పరేషాన్



అమరచింత: తుఫాన్ ప్రభావంతో కల్లాల వద్ద ధాన్యం ఆరబోసిన రైతులు ఆందోళనకు గురవుతున్నారు. రెండు రోజుల నుంచి వాతవరణం చల్లబడటం, తేలిక పాటి జల్లులు కురుస్తుండడంతో వరి ధాన్యం తేమశాతం పెరుగుతుండడంతో ధాన్యం కుప్పల వద్ద రైతులు పడిగాపులు కాస్తున్నారు. వరి కుప్పలపై ప్లాస్టిక్ సంచులను కప్పి ఉంచుతున్నారు. సన్నాలకు ప్రభుత్వం బోనస్ అందిస్తుండటంతో రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆశ్రయిస్తున్నారు. తేమశాతంతో ఇబ్బందులకు గురిచేయకుండా అధికారులు స్పందించి కొనుగోళ్లను చేపట్టి రైతు ప్రయోజనాలను కాపాడాలని కోరుతున్నారు.

కష్టపడి చదివితే బంగారు భవిష్యత్



ఆత్మకూర్‌లో గాంధీజీ విగ్రహానికి పూలమాల వేస్తున్న రిటైర్డు డీఈఓ విజయ్‌కుమార్

వనపర్తి విద్యావిభాగం: విద్యార్థులు కష్టపడి చదివితేనే ఉన్న లక్ష్యాలను చేరుకోవచ్చని ప్రేరణ ఉపన్యాసకుడు ఎస్.శివప్రసాద్ అన్నారు. మంగళవారం పట్టణ కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ ఉర్దూమీడియం స్కూల్లో విద్యార్థులకు ప్రేరణ తరగతులు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రేరణ ఉపన్యాసకుడు ఎస్.శివప్రసాద్ విచ్చేసి విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ప్రతి విద్యార్థి టీవీ, సెల్‌ఫోన్‌కు దూరంగా ఉండాలని, చిన్నప్పటి నుంచే కష్టపడి చదివితేనే ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం కొండ జ్యోతి, ఉపాధ్యాయ బృందం తదితరులు ఉన్నారు.

ఆత్మకూర్: విద్యతోనే దేశాభివృద్ధి సాధ్యమని, ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించాలని, తల్లిదండ్రులు పిల్లలను పనులకు కాకుండా బడులకు పంపాలని రిటైర్డ్ డీఈఓ విజయకుమార్ అన్నారు. వంద రోజుల్లో వెయ్యి కిలోమీటర్ల పాదయాత్రలో భాగంగా విజయ్‌కుమార్ తలపెట్టిన పాదయాత్ర మంగళవారం ఆత్మకూర్‌కు చేరుకుంది. ఈసందర్భంగా మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక బాలికల, బాలుర ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. కార్యక్రమంలో ఎంఈఓ కొండాపురం బాలరాజు, విండో అధ్యక్షుడు గాడి కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ

కొత్తకోట రూరల్: మండలంలోని కానాయపల్లికి చెందిన అక్క, తమ్ముడు పద్మ(31), మనోజ్(25) హైదరాబాద్‌లోని ఔటర్ రింగ్‌రోడ్డుపై సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. మంగళవారం మృతదేహాలను స్వగ్రామానికి తీసుకురావడంతో స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా సమాచారం తెలుసుకున్న దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి కానాయపల్లికి చేరుకుని మృతదేహాలపై పూలమాలలు వేసి నివాళుర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఒకే కుటుంబంలో ఇద్దరు చనిపోవడం బాధాకరమని, వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఎమ్మెల్యే వెంట డీసీసీబీ మాజీ డైరెక్టర్ రావుల సురేంద్రనాథ్‌రెడ్డి, బోయేజ్, మేస్త్రీ శ్రీనివాసులు, బీచుపల్లియాదవ్, కరాటే శివ, గోకరయ్య, రవి, బాజ సిద్దన్న, లక్ష్మీనారాయణ, నర్సింహ, గాంధీ తదితరులు ఉన్నారు.

శ్రీకాంతాచారిని తెలంగాణ సమాజం మరువదు



గోపాల్‌పేటలో శ్రీకాంతాచారి చిత్రపటం వద నివాళులర్పిస్తున్న నాయకులు

గోపాల్‌పేట: రాష్ట్ర మలిదశ ఉద్యమంలో పోరాడి ఒంటిపై పెట్రోల్ పోసుకుని అగ్నికి ఆహుతైన శ్రీకాంతాచారిని తెలంగాణ సమాజం ఎప్పటికీ మరువదని బీఆర్‌ఎస్వీ రాష్ట్ర నాయకుడు శ్రావన్‌కుమార్ అన్నారు. మంగళవారం శ్రీకాంతాచారి 15వ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని బస్టాండు సమీపంలో ఉన్న అమరవీరుల స్తూపం వద్ద శ్రీకాంతాచారి చిత్రపటాన్ని ఉంచి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు బాల్‌రాజు, మాజీ సర్పంచ్ శ్రీనివాసులు, శరత్‌బాబు, సురేందర్, మతీన్, గోపాల్, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఖిల్లాఘనపురం: తెలంగాణ మలిదశ ఉద్యమానికి ఊపిరి పోసిన తెలంగాణ వీరుడు శ్రీకాంతాచారి వర్ధంతిని పురస్కరించుకొని మండల విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు కమ్మరి గోపి ఆధ్వర్యంలో ఖిల్లాఘనపురం బస్టాండు వద ఆయన చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా గోపి మాట్లాడుతూ శ్రీకాంతాచారి విద్యార్థి దశలోనే తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారని కొనియాడారు. కార్యక్రమంలో బుచ్చిబాబుగౌడ్, మాలగోపి, విజయ్‌కుమార్, నరేందర్, శంకర్, లక్ష్మయ్య, ప్రసాద్, తానాజీ, బండరి నర్సింహ, సేవ్యా తదితరులు పాల్గొన్నారు.



ఖిల్లాఘనపురంలో..

నిరుద్యోగుల ఆశలు తీర్చాలి

వనపర్తి టౌన్: అమరుడు శ్రీకాంతాచారి 15వ వర్ధంతిని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో మహనీయుల స్ఫూర్తి వేదిక ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రజావాగ్గేయకారుడు రాజారాంప్రకాశ్, గిరిరాజాచారి, నాయకంటి నరసింహశర్మ, బండలయ్య, నాగరాజు, మండ్ల దేవన్న, బాలేమియా, తిరుపతయ్య, రఘు, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

జాతీయ వ్యవసాయ దినోత్సవం

కొత్తకోట రూరల్: పెద్దమందడి మండలంలోని మద్దిగట్ల, మోజర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ వ్యవసాయ దినోత్సవాన్ని విద్యార్థులతో కలిసి ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మోజర్ల ఉద్యానవన కళాశాల అధ్యాపకులు విద్య, భాస్కర్, కళాశాల సిబ్బంది వ్యవసాయం, ఉద్యాన వనాల ప్రాముఖ్యతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. 10వ తరగతి తర్వాత డిప్లొమా, బైపీసీ ద్వారా ఉద్యానవన కళాశాలలో చేరి శాస్త్రవేత్తలుగా ఎదగాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.వరప్రసాదరావు, ఉపాధ్యాయులు రణధీవ్, పి.వెంకటస్వామి, గద్వాల కృష్ణ, భగవంతు, వాణిప్రభ, పుల్లయ్య, వెంకటస్వామి, తదితరులు ఉన్నారు.



పామాయిల్ ధర పెంపుపై హర్షం



సీఎం, మంత్రి, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న పామాయిల్ రైతులు

కొత్తకోట రూరల్: సీఎం రేవంత్‌రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి చిత్రపటాలకు పలువురు పామాయిల్ రైతులు, కాంగ్రెస్ నాయకులతో కలిసి కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు వేముల శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో పాలభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో పామాయిల్ గెలలు టన్నుకు రూ.13వేలు ఉండగా ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక చొరవ తీసుకొని ధర పెంచడం జరిగిందన్నారు. రైతు సంక్షేమమే లక్ష్యంగా సీఎం రేవంత్‌రెడ్డి పనిచేస్తున్నారన్నారు. ఇచ్చిన మాట ప్రకారం రూ.2లక్షల రుణమాఫీ, సన్న రకం ధాన్యానికి రూ.500బోనస్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి ఎన్‌జే.బోయేజ్, ఎల్లంపల్లి నరేందర్‌రెడ్డి, వెంకటేష్, సుభాష్, అంజన్నయాదవ్, రాములుయాదవ్, బుచ్చన్న నాయుడు, శ్యాంసుందర్‌రెడ్డి, మాదన్న నాయుడు, ఎండీ మగ్బూల్, శాంతన్న, రాములు, తిమ్మన్న తదితరులు పాల్గొన్నారు.

మహాపడి పూజ కరపత్రాల విడుదల



మహాపడిపూజ కరపత్రాలను విడుదల చేస్తున్న ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి

కొత్తకోట: పట్టణ సమీపంలో అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో దేవరకద్ర ఎమ్మెల్యే గవినోళ్ల మధుసూదన్‌రెడ్డి పాల్గొని మాలధారులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యేతో అయ్యప్ప సేవాసమితి వ్యవస్థాపకుడు గోపాలకృష్ణ గురుస్వామి పూజలు నిర్వహించారు. అనంతరం స్వాములతో పాటుగా సహపంక్తిలో పాల్గొని అరిటాకులో భోజనం చేశారు. అన్నదానం ఏర్పాట్లు చూసి ఆకర్షితులైన ఎమ్మెల్యే బావమరిది గోపీనాథ్‌రెడ్డి రూ.55,580 విరాళంగా అందజేశారు. అనంతరం ఈ నెల 7న సుబ్రమణ్య షష్ఠిని పురస్కరించుకుని ఏర్పాటు చేయనున్న మహాపడి పూజ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని విడుదల చేసి మంత్రి, జిల్లాలోని శాసనసభ్యులకు స్వయంగా ఫోన్ చేసి తప్పక రావాల్సిందిగా ఆహ్వానించారు. కార్యక్రమంలో అయ్యప్ప సేవాసమితి అధ్యక్షుడు ధూపం నాగరాజు, ప్రధాన కార్యదర్శి పాగాకు అనిల్, కోశాధికారి విశ్వనాథం గంగాధర్, భీమ కిషోర్‌కుమార్, అర్చకులు జోషి రవికాంత్, జంగం నటరాజ్, గురుస్వాములు ఉమా మహేశ్వర రెడ్డి, కండె నరేష్, రఘావేంద్రచారి, మోహన్‌రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ బాలకృష్ణారెడ్డి, సత్యంసాగర్, వేముల సుధాకర్‌రెడ్డి, బండారు రాజశేఖర్, భాస్కర్‌రెడ్డి, రవిరెడ్డి, లక్ష్మీనారాయణ, పీఏసీఎస్ డైరెక్టర్ జేసీబీ భాస్కర్, నరేష్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వంలో విద్యకు అధిక ప్రాధాన్యం



కేజీబీవీలో భోజనం పరిశీలిస్తున్న మహేందర్

మదనాపురం: రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యం ఇస్తుందని బీసీ పొలిటికల్ జేఏసీ మండల అధ్యక్షుడు మహేందర్‌నాయుడు చెప్పారు. మంగళవారం మండల కేంద్రంలోని కేజీబీవీని సందర్శించి, ప్రత్యేక అధికారి రేణుక సమక్షంలో వంటగది, వసతి ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీసీ పొలిటికల్ జేఏసీ స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్‌గౌడ్ ఆదేశాల మేరకు పరిశీలనకు వచ్చామన్నారు. మెనూ ప్రకారం భోజనం పెడుతున్నట్లు విద్యార్థులు చెప్పడం సంతోషకరమన్నారు. ప్రభుత్వం విద్యార్థుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని ఈ మధ్యనే మెస్, కాస్మోటిక్ చార్జీలు 40 శాతం పెంచిందని తెలిపారు. పాఠశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రహరీ గోడ లేకపోవడంతో విద్యార్థులకు చాలా ఇబ్బందిగా ఉందని స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి ప్రహరీ గోడ నిర్మాణానికి కృషి చేస్తామన్నారు. విద్యార్థులకు మంచి భోజనం, వసతి కల్పిస్తున్న సిబ్బందిని అభినందించారు. కార్యక్రమంలో వెంకటన్నగౌడు, అంజన్నయాదవ్, రాఘవేందర్‌గౌడ్, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో అన్ని వసతులు



పరిశీలిస్తున్న డీపీఓ సురేష్‌కుమార్

వీపనగండ్ల: గ్రామ పంచాయతీల్లోని పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు అవసరమైన వసతులు సమకూర్చాలని డీపీఓ సురేష్ కుమార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పోలింగ్ బూతులను పరిశీలించారు. ఈ సందర్భంగా డీపీఓ మాట్లాడుతూ.. పంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ఓటరు జాబితాలో ఎలాంటి తప్పులు దొర్లకుండా చూసుకోవడంతో పాటు వార్డుల విభజనలో నిబంధనలు పాటించడం వంటి వాటిపై అధికారులు జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. డీపీఓ వెంట ఎంపీడీఓ శ్రీనివాసరావు, ఏపీఓ శేఖర్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

నాయీబ్రాహ్మణుల అభ్యున్నతికి కృషి



నూతన కమిటీతో సంఘం జిల్లా నాయకులు

పాన్‌గల్: మండల నాయీ బ్రహ్మణ సేవా సంఘం నూతన కమిటీని మంగళవారం మండల కేంద్రంలో సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. సంఘం మండల నూతన అధ్యక్షుడిగా సదుర్ల బాలకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా సదుర్ల ప్రవీణ్, గౌరవ సలహాదారులుగా సదుర్ల తిరుపతయ్య, సదుర్ల ఆంజనేయులు, గౌరవ అధ్యక్షుడిగా సదుర్ల బాలరాజు, ఉపాధ్యక్షుడిగా సదుర్ల సిద్ధేశ్వర్, కోశాధికారిగా అశ్వినికురుమూర్తిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా నాయకులు కృష్ణయ్య, నాగరాజు, రఘు మాట్లాడుతూ.. నూతన కమిటీ సభ్యులు సంఘం బలోపేతానికి కృషి చేయాలన్నారు. నూతన కమిటీ సభ్యులను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించి నియమాక పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు బాలరాజు, రమేష్, విష్ణు, బాలరాజు, సురేష్, స్వామి, నరేష్, నవీన్ పాల్గొన్నారు.

భవిత కేంద్రాలు దివ్యాంగ విద్యార్థులకు వరం



పాన్‌గల్‌లో బహుమతులు అందుకున్న దివ్యాంగుల విద్యార్థులతో ఎంపీడీఓ, ఎంఈఓ



మదనాపురంలో..



ఖిల్లాఘనపురంలో..

సాక్షి, నెట్‌వర్క్: ప్రభుత్వం దివ్యాంగ విద్యార్థుల కోసం భవిత కేంద్రాలను ఏర్పాటు చేసి, వారికి మంచి విద్యతో పాటు నడవడికకు రూపం కల్పించేందుకు కృషి చేస్తుందని మున్సిపల్ చైర్‌పర్సన్ మంగమ్మ, జిల్లా కోఆర్డినేటర్ యుగేంధర్ అన్నారు. మంగళవారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా భవిత కేంద్రాల్లో కేక్ కట్ చేసి సంబురాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహించి, ప్రతిభ చూపిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ గోవింద్‌రావు, ఏంఈఓలు జయశంకర్, శ్రీనివాసులు, భాస్కర్ సింగ్, శ్రీనివాస్‌గౌడ్, షేక్ ఫరూక్ హుస్సేన్, నర్సింహులు, ఐఈఆర్‌సీలు రజిత, మల్లీశ్వరి, కృష్ణ, హెచ్‌ఎంలు విజయ్, కాళిదాస్, మండల నోడల్ అధికారి రమాకాంత్, జీహెచ్ఎం భానుప్రకాష్, ఎల్ఎఫ్ఎల్ హెడ్‌మాస్టర్ సాయిలత, కాంప్లెక్స్ గెజిటెడ్ హెడ్మాస్టర్ మద్దిలేటి, ఎస్సీ గురుకుల పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ జైపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.